# చిరంజీవి - చీకటి ★

రచన :
శ్రీ పి. జయంత్ కుమార్.

అతడు_అంత బాగా ఉపన్యసిస్తాడని నేననుకోలేదు.

అతడి పేరు దామోదరం.

అతన్నిప్పుడు ఓ పెద్ద పేరుమోసిన మోతుబరిరైతని ఈ మధ్య ఎన్నికల్లో ఇండిపెండెంటుగా నిలబడి తన చాతుర్యాన్నంతా చూపి...ప్రత్యర్థి వో పేరు మోసిన రాజకీయపార్టీ అభ్యర్థి అయినా...చిత్తుగా వోడించి_జయ జయధ్వానాల మధ్య హుందాగా...పసందుగా వందిమాగధులు వెంటరాగా...అసెంబ్లీ వైపుకు వేంచేసిన ఓ పరువున్న యం యల్. ఎ. అని గాని...అనడానికి సబబుగాగానే ఉంటుంది.

అయితే... గెలిచినా మైకంలో దామోదారానికి గుర్తు రాలేదు కాని...ఉన్నదంతా ఊడ్చుకొని పోయినట్టు_ 'మోతుబరి' లో నుండి 'రైతు'లోకి అడుగేశాడు. ఆరైతు...అనన్య సామాన్యమయిన సాధారణ రైతుగా మారి పోయాడు. ఉబుసుపోక కబుర్లు...చీమలు దూరని చిట్టడవిలాంటి కథలు...అంటుపట్టని రాజకీయోపన్యాసాలు ... ఇంకా ... ఇంకా మరెన్నో ... కూస్తూ... పిల్లి మొగ్గలు వేస్తూ_కాలంగడిపే...దామోదరం_మా ఊరికి వో పెద్ద పేరులేని రాజకీయ_నాయకుడయ్యాడు.

ఉద్యోగరీత్యా నేను మా ఊళ్ళోనే ఉన్నాను కాబట్టి అంతో...ఇంతో రాజకీయాల వైపు చెవి వేయడం ఆనవాయితీ అయిపోయింది. అయితే రాజకీయాలతో దగ్గరి చుట్టరికాలు...అసలే పనికిరావు అన్నదాంట్లో నిజం లేకపోలేదు. రాజకీయాలే ... రాజభోగ్యాలు అనుకున్నవారంతా (అందరూ కాకపోయినా...) నేల కరిచి సాముచేస్తూ... దొరికిన త్రిశంకు స్వర్గానికి తిలోదకాలిచ్చి ఏ అయ్య చెయ్యో ... కాలో ... పట్టుకొని ... ఊహరాజ్యాలు ఏలుతున్నవారిన్ని...మా ఊళ్ళో చాలామందిని కాపుకాశాను. అందులో ఈ కలికాలానికి కావలసిన ఓ...మాంచి ఫోర్సుకూడా ఉంది...అదీ...ఆకాశమంత ఎత్తు పెరిగి...మా ఊరి రాజకీయాల నుంచి మొదలుకొని హైద్రాబాద్...ఢిల్లీ రాజకీయాల వరకు ఆవహించి...అన్నింటినీ అధిరోహించి...మహామనీషిగా పేరు తెచ్చుకున్న_పరాంకుశం రూపంలో (పదవిలేక పోయినా... పేరున్న మహావ్యక్తి).

"అసలు దామోదరానికి ... పరాంకుశానికి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది అని వినికిడి...అలానే ఆరోజు నేను మంచి కునుకు పట్టిననిద్రలో ఉండగా మిత్రుడు 'మాచిరాజు' భుజం పట్టులాగి నిద్రలోంచి బలవంతగా లేపేశాడు. మొదట వాడిమీద నేను విసుక్కున్నా వాడు చెప్పిందాన్ని బట్టి మోహాన్ని ఆశ్చర్యార్థకంలోకి లాగేశాను.

"వరే వరాలు ఇది విన్నావా! పరాంకుశం, దామోదరం మీద కేసు పెట్టేశాడట, ఎలక్షన్లలో దామోదరం దొంగ వోట్లు వేయించుకున్నాడని వేసినవి ఆ దొంగ వోట్లే అనడానికి తన దగ్గర గట్టి రుజువుందని_నిరూపించడానికి వెనుకాడబోనని బల్ల గుద్ది మరీ... మరీ వాదించి వార్తేసున్నాడట..."

[ఇంకావుంది]

---

అప్పారావుగారు పాత్రోచితముగా కన్యాశుల్కములో వాడిరి. ముత్యాల సరాలలోనట్టి గ్రామ్య వ్యవహారికములను అప్పారావుగారు వాడలేదు.

అప్పారావుగారి సూత్రీకరణము వారి ముత్యాల సరాలలో. కె. వి. లక్ష్మణరావు గారి వ్యాసావళిలో చక్కగా నిరూపించబడినవి

"ఆకులందున అణగి మణగీ కవితకోకిల
పలుకవలెనోయి.
పలుకులను విని దేశ మందభిమానములు,
మొలకెత్తవలెనోయి"

'నేను నేర్చితి కవుల కృపగని'' యన్న వారి గంభీరార్థము భావాభ్యుదయ, నవ్యాంధ్ర కవుల మనస్సులో స్థిరస్థాయిగ నిలచి పోయినవి.

"ఏకారణం చెప్పారిది? ఆశ్చర్యం లోంచి తేరుకోక ముందే అడిగేశాను. ఇంకెవరు-చెప్పాలోయ్ మా ఇంటి ప్రక్కన లాయరు విశ్వనాథం లేడూ వాడే నా చెవుల్లో మరీ మరీ ఊది ఊది చెప్పాడులే. వాన్ని కూడా ఈ కేసులో ఇంటరెస్టు చూపమని పరాంకుశం అడిగాడట అని మాచిరాజు చెబుతుంటే తెల్లబోయాను.

ఆ విషయం వినగానే నా మొహమలా వ్రేలాడబడి పోవడానికి అసలు కారణం ఉంది, అందులో మొదటిది దామోదరం పరాంకుశానికి స్వయాన "వియ్యంకుడు" కావడం మరో కారణం మొన్న మొన్న నే పరాంకుశం అల్లుణ్ని కూతుర్ని ఫారిన్ కు పంపించడానికి ఏర్పాట్లు చేయడం. చేసిన ఏర్పాట్ల విషయంలో "వియ్యంకున్ని" దామోదరం మనసా వాచా గంభీరంగా మెచ్చుకోవడం నాకు బాగా తెలుసు అలా తెలియడానికి కారణం దామోదరం కొడుకు మన్మధరావు పి.జి.లో నా క్లాస్ మేట్ అప్పుడూ వాళ్ళింటికి వెళ్ళిరావడం మామూలయి పోయింది.

అలా వెళ్ళిరావడంలో కొన్ని కొన్ని విషయాలు చాటుటంగానే తెలిసి పోనారంభించాయి. అందులో పరాంకుశానికి దామోదరానికి ఉన్న క్లోజ్ రిలేషన్స్ నా దృష్టికి వచ్చినవే. మరి అంత బాగా సంబంధాలు కూర్చుకున్న వీరిలో వైర్యము ఉత్పత్తికావడమా? నమ్మలేకపోయాను ఈజ్ ఇట్ ట్రూ? మళ్ళీ తరచి తరచి మాచిరాజును అడిగేశాను వాడు ప్రామిస్ అనడాలు నేను నమ్మడాలు అన్నీ అయిపోయాయి.

కొంతకాలం తరువాత దామోదరం చిన్నబ్బాయి, కూతురూ కలిశారు అసలేం జరిగిందో అడగిద్దామనుకున్నాను. కాని వారసలే చిన్నపిల్లలూ మధ్యలో నేను వాళ్ళనిలా నిలదీసి అడిగేశానని తెలిస్తే ఇంకేమైనా ఉందా? అసలు రాయి రాయి తాకితే నిప్పురవ్వ పుట్టుతుందేమో కానీ ఏ కొబ్బరికాయనో లేదా తలనో వాటి కేసి కొడితే టప్పున పగిలి చచ్చి ఊరుకుంటాయి. మరి ఆ అనవసరమైన రాజకీయంలో అవసరంగా పనుందంటూ జోక్యం కలిగించుకుంటే పగిలిపోయిన కొబ్బరికాయ స్థానంలో మన పరిస్థితి ఉంటుంది.

అందుకే ఊరుకున్నాను అయితే 'ఊరు' అసలు విషయం దాయదుగా. మాచిరాజు అన్నట్టుగానీ ఇద్దరి మధ్యా యుద్ధం తీవ్రస్థాయికి చేరుకుందని తెలిసిపోయింది. దామోదరానికి ఎలక్షన్లలో జయం వరించినప్పటి నుంచీ పరాంకుశం ఏడుపుగోల ఎక్కువయిపోయింది. డబ్బుస్థాన బలిమి ఉన్న పరాంకుశానికి వో బలమైన పార్టీటిక్కెట్టు దొరికిపోయింది. పూర్తిగా గెలుపు తనదే నన్న భరోసాతో వెదజల్లబోయిన డబ్బుకు లిమిటేషన్స్ పెట్టాడు.

(సశేషం)

మీకు తెలుసా? మీరు ధరించియున్నది.
IS. No. 4964
సి. టెక్స్
బనియన్లని?
లేనిచో, నేడే "సి. టెక్స్" బనియన్లను
కొని ధరించండి.
అవి:- చక్కని అల్లిక - సరైన కొలత,
దీర్ఘకాల మన్నిక, ధరించితె హాయినిచ్చును.
: తయారించువారు :
Grams: CEETEX Phone: 21290
CHOWDABIKAI KNITTING CO.,
KAMARAJ ROAD :: TIRUPUR-638 604

